నేటి దినపత్రిక

# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 20 జనవరి 2025 : పేజీలు 8



## వైకాపా కోటలో టిడిపి అభివృద్ధి మంత్రం

-పులపుత్తూరు లో అభివృద్ధికి కూటమి ప్రభుత్వంలో మోక్షం

- వైసిపి కంచుకోటలో చమర్తి రాజకీయ చతురత

-గ్రామాల అభివృద్ధి కి ప్రత్యేక కార్యాచరణ,,

-ఏడు లక్షల రూపాయల నిధులతో రోడ్ల కు శంకుస్థాపన

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
అధికారంలో ఉన్నప్పుడు తమకు ఓటు వేసిన వేయకపోయినా ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించినప్పుడే ఆ ప్రభుత్వం నిజమైన అభివృద్ధిని సాధించినట్లు అవుతుంది. అందుకే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో వస్తున్న అభివృద్ధి పలాలను రాజంపేట నియోజకవర్గంలో పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజా ఆధ్వర్యంలో వైసిపి కంచుకోటలైన గ్రామాలలో కూడా రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పాలాలను అందించేందుకు సిద్ధమవడం సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. ఆదివారం నాడు పులపుత్తూరు గ్రామంలో రోడ్లకు శంకు స్థాపన చేసి చమర్తి అభివృద్ధి అంటే పార్టీకి అండగా ఉండే గ్రామాలలోనే కాకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తేనే నిజమైన అభివృద్ధి కనిపిస్తుందని నిరూపిస్తున్నారు. మిగతా 2లో



## కమీషనరా... కమీషన్ దొరా?



-టెండర్లు ఉండవు,, అన్ని కేటాయింపులే,,

-పనులు తక్కువ,, పంపకాలు ఎక్కువ,,,

-టెండర్లు పిలవాల్సిన చోట ఇష్టారాజ్యం,,,

-మున్సిపాలిటీ ఆదాయం కంటే సొంత ఆదాయానికి ప్రాధాన్యత,,,

-రాజంపేట పరిశుభ్రత గాలికి,,,,

-ప్రభుత్వ ఆదేశాల కంటే సొంత పెత్తనాలె ఎక్కువ,,,

అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్టు,, ఇప్పటికే జిల్లా కేంద్రం పోయి, అక్కడ ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలిపోయి, రావాల్సిన విద్యాలయాలు మరోచోటికి నాయకులు తీసుకుపోయి, ఇక్కడ ప్రజలను వెర్రి బాగులోలని చేసి ఆడుకుంటుంటే, కొందరి అధికారులు చేస్తున్న ఇష్టారాజ్య పనుల వలన పూర్తిగా రాజంపేట పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా రాజంపేట మున్సిపాలిటీ గాడిలో పెట్టాల్సిన కమిషనరే కమిషన్ దొరలా మారిపోయాడని పలువురు బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఆయనకు రూల్స్ ఉండవు, మున్సిపాలిటీలో ఏవైనా పనులు కేటాయించాలంటే ఎవరితోనూ పని ఉండదు, అసలు టెండర్లు ఉండవు అన్ని కేటాయింపులే. పోనీ ఆ కేటాయింపుల అన్న మున్సిపాలిటీకి ఏమైనా ఆదాయం తెస్తాయా అంటే వంద రూపాయలు వచ్చే చోట పది రూపాయలకే పనులు అప్పగిస్తారు. అదే ఆయన చేయాల్సిన పని అయితే 10 రూపాయలు ఖర్చు చేయాల్సిన చోట వంద రూపాయలు చేసినట్లు దోచేసుకుంటున్నారు. మరి ఇంతలా మిగతా 2లో

## అత్యుత్తమ ఫలితాలలో అగ్రగామి ఆదిత్య డిగ్రీ కళాశాల

- విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రోత్సాహం
- కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ వెల్లడి

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** నాణ్యమైన విద్యాబోధన,అత్యుత్తమ ఫలితాలకు,క్రమశిక్షణకు అగ్రగామిగా తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణంలోని రంగసముద్రం రోడ్డు నందు గల ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రసిద్ధిగాంచింది.ఈ సందర్భంగా ఆదివారం కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడే కోర్సులు తమ కళాశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ గుర్తింపు,అనుభవం కలిగిన అధ్యాపకులచే బోధన,అధునాతనమైన ల్యాబ్ సౌకర్యం మా కళాశాల ప్రత్యేకత మిగతా 2లో



## పుల్లంపేట ప్రీమియర్ లీగ్ విజేత వెంకట రాజంపేట జట్టు

-ద్వితీయ స్థానంలో బలిజపల్లి జట్టు,,,

-ట్రోఫీలు అందజేసిన నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యం

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా జరిగే పుల్లంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు అంగరంగ మిగతా 2లో





## ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు పూర్తి చేయాలి

-ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** సింహాద్రిపురం మండలంలోని కాంబల్లెలో నిర్మించిన ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో మౌలిక వసతుల కు సంబంధించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఆదివారం కాంపల్లెలో హౌసింగ్ పీడీ రాజారత్నంతో కలిసి ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2016- 17 సంవత్సరంలో మిగతా 2లో

# టిడిపి బీసీ నాయకుడు పురుషోత్తం బాబు జన్మదిన వేడుకలు



**తంబళ్లపల్లి,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ మండల బీసీ నాయకుడు పురుషోత్తం బాబు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఎన్టీఆర్ చిత్రపటం ముందు కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేకును ఆయన కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు పురుషోత్తం బాబుకు జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుండి పార్టీకే అంకితం అయ్యామని నా చివరి శ్వాస వరకు తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ఏ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకుడు గట్టుమీద శంకర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి రామచంద్ర, గోపిదిన్నె హై స్కూల్ కమిటీ చైర్మన్ వీరాంజనేయులు, రాచెరువు చైర్మన్ రామలింగారెడ్డి, బీసీ నాయకుడు సామిరెడ్డి, టైల్స్ శీనా,మాజీ ఎంపీపీ నాంది రెడ్డప్ప, తెలుగు యువత ఉపాధ్యక్షుడు నరసింహులు, కన్నెమడుగు శేఖర్, మహమ్మద్,సందీప్, పృధ్వి, సూరి, సుభహాన్, పీర్ల మాబు, ఐసుల కిట్ట, పకీరప్ప, తిమ్ములప్ప తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు స్పీకర్స్ వితరణ



**పుల్లంపేట, మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలం ,దళవాయిపల్లి ప్రాథమిక పాఠశాలకు,ఆ గ్రామ సర్పంచ్ దంపతులు సిద్దు, హాలీమా లు 15000 విలువ చేసే,60వాట్స్ వైర్ లెస్ స్పీకర్,మౌత్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాద్యాయుడు రమణ మాట్లాడుతూ ఉదయం ప్రార్థనా సమావేశానికి,పాఠశాల సమావేశాలు జరిగినపుడు మాట్లాడడానికి,పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలకు ఇలాంటి స్పీకర్ ఎంతో ఉపయుక్తమని, సర్పంచ్ దంపతులు సేవలు మరువలేనివని వారికి కృతజ్ఞతలు చెప్పారు..సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటామని, విద్యార్థులకు ఎలాంటి సహాయం అవసరమైనా చేస్తామని, ఉపాధ్యాయుల,విద్యార్థుల కృషి వల్ల దాళవాయి పల్లి పాఠశాలకు మండలంలో ఒక మంచి పేరు ఉందని,దానిని ఆలాగే కొనసాగించాలని అన్నారు. స్పీకర్స్ అందుకున్న విద్యార్థులు మిక్కిలి సంతోషించారు.

# పీలేరులో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు బిగిస్తున్నాం : ఈ ఈ



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు పట్టణంలో పాత మీటర్ల స్థానంలో ప్రతి ఇంటింటికి విద్యుత్ స్మార్ట్ మీటర్లు గత నాలుగు రోజులుగా బిగిస్తున్నామని ఈ మీటర్లు బిగించేటప్పుడు సిబ్బందికి ఎలాంటి నగదు చెల్లించిన వలసిన అవసరం లేదని , ఈ మీటర్లు 10 సంవత్సరాల వరకు పనిచేస్తాయని ఎలాంటి మరమ్మత్తులు రావని పీలేరు డివిజన్ విద్యుత్ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం తెలిపారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపుతో విద్యుత్ ఆదా అవుతుందని , కాలిపోవడానికి ఆస్కారం లేదని. ఇది ఇలా ఉండగా ఉన్నట్టుండి పాత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లు బిగించాల్సిన అవసరం ఎందుకు వచ్చింది. దీనివల్ల వినియోగదారులకు లాభమేమిటి? పాత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లు రీఛార్జ్ చేసుకోవడానికి గల కారణాలు ఏమిటి అని వినియోగదారుల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. యూనిట్ ధర ఎంతవరకు ఎన్ని యూనిట్ల వరకు విద్యుత్ వాడవచ్చు. అనే వివరాలు అనే వివరాలు ఏమి విద్యుత్ శాఖ వారు తెలపకపోవడంతో వినియోగదారులు సతమతమవుతున్నారు.

# పుల్లంపేట ప్రీమియర్ లీగ్ విజేత వెంకట రాజంపేట జట్టు

**(మొదటి పేజీ తరువాయి)**వైభవంగా ముగిశాయి. దాదాపు పది రోజులు పాటు 24 జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్లో ఆదివారం నాడు విజేతగా వెంకట్ రాజంపేట జట్టు, రన్నరప్ గా బలిజపల్లి జట్టు నిలిచాయి. గెలిచిన వారికి మొదటి బహుమతి నీ స్పాన్సర్ నరసింహారెడ్డి అందించగా, ద్వితీయ బహుమతిని స్పాన్సర్ సుధాకర్ రెడ్డి అందజేశారు. అలాగే మొదటి ద్వితీయ బహుమతి ట్రోఫీలను నేటి దినపత్రిక సూర్య యాజమాన్యం అందించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ఎంతో హెూరాహెూరీగా క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగిందని, ఎక్కడా లేని విధంగా నిజాయితీ గల షెడ్యూల్ తో పుల్లంపేటలో క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడలకు పుట్టినిల్లు అయిన పుల్లంపేట క్రీడా మైదానంలో పోటీలలో పాల్గొన్న వారు నిజమైన క్రికెట్ ను ఆస్వాదిస్తారని వారు తెలియజేశారు. గెలిచిన, ఓడిన, పాల్గొన్న ప్రతి టీం సభ్యులకు నిర్వాహకుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, అలాగే తమకు సహకరించిన స్పాన్సర్లకు, సూర్య పత్రిక యాజమాన్యానికి, క్రీడా మైదానం పాఠశాల యాజమాన్యానికి, అంపైర్లకు, పుల్లంపేట యువతకు, అధికారులకు వారి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. మొత్తానికి పుల్లంపేట ప్రీమియర్ లీగ్ హెూరాహెూరీ క్రికెట్ పోటీలతో క్రికెట్ ప్రేమికులను అమితంగా ఆకర్షించింది.



# అత్యుత్తమ ఫలితాలలో అగ్రగామి ఆదిత్య డిగ్రీ కళాశాల

**(మొదటి పేజీ తరువాయి)**అన్నారు.ముఖ్యంగా తమ కళాశాలలో బీ.కాం (సీఏ కంప్యూటర్ అప్లికేషన్స్),బీసీఏ కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్,బీఎస్సీ కెమిస్ట్రీ,బీఎస్సీ మ్యాథమెటిక్స్ గ్రూపులో అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ గ్రూపులకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందన్నారు.అదేవిధంగా ప్రతి సెమిస్టరులో ప్రతి గ్రూపు నందు విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమన్నారు.అంతేకాకుండా తమ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామన్నారు.కావున నియోజకవర్గ పరిధిలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు తల్లిదండ్రులు వారి పిల్లలను తమ కళాశాలలో చేర్పించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.మరిన్ని వివరాలకు 8309995387, 9966655167, 08582-294123 అనే నెంబర్లను సంప్రదించాలని కోరారు.



# వైకాపా కోటలో టిడిపి అభివృద్ధి మంత్రం

**(మొదటి పేజీ తరువాయి)**ఆదివారం రోడ్డు నిర్మాణ శంకుస్థాపనకు విచ్చేసిన తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజుకు పులపుత్తూరు లో ఘన స్వాగతం లభించింది.రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి , టెంకాయ కొట్టి రోడ్లకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ అన్నమయ్య డ్యాం ముంపు బాధితులకు మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రోడ్లు. ఇల్లు మరియు త్రాగునీరు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో గత ప్రభుత్వం ప్రకటనలు చేసింది కానీ అభివృద్ధి చేయలేదని, అందుకే తప్పు ఎవరు చేసినా శిక్ష ప్రజలకు ఉండకూడదని కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ముంపు ప్రాంతాలలో సదుపాయాలు కల్పించేందుకు పనులు ప్రారంభించామని, తమకు ఆ గ్రామాలలో వైసిపి ఉందా టిడిపి ఉందా లేక ఇతర పార్టీలు ఉన్నాయా అనేది అనవసరమని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రతి వ్యక్తికి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తేవాలని ఒక లక్ష్యంతో పనిచేస్తున్నారని, అందుకే తాము కూడా పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, తమ అభివృద్ధిని చూసి నేడు కాకపోతే రేపు అయినా గత ఎన్నికల్లో తమకు ఓటు వేయని కొందరు ప్రజలు కూడా ఓటు వేసేలా పరిపాలన సాగిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతాప్ రాజు. రాజంపేట టౌన్ టిడిపి అధ్యక్షుడు డిఆర్ఎల్ మనీ. రూరల్ అధ్యక్షుడు. గన్నె సుబ్బ నరసయ్య నాయుడు. మాజీ టిడిపి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు. రాజంపేట అసెంబ్లీ వాణిజ్య ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం నాయుడు. టిడిపి ఉపాధ్యక్షుడు సతీష్ రాజు. పరుశురాం నాయుడు. గ్రామ టిడిపి అధ్యక్షుడు మల్లికార్జున రాజు. బూత్ ఇంచార్జ్.శివకుమార్ రాజు. దివాకర్ రాజు. వెంకట్ రాజు. సుబ్రహ్మణ్యం రాజు. సుబ్బారెడ్డి. పంచాయతీరాజ్ శాఖ అధికారులు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు పూర్తి చేయాలి



**(మొదటి పేజీ తరువాయి)**ఎన్టీ ఆర్ హౌసింగ్ కాలనీ పేరుతో 42 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే అప్పట్లో ఇంటి నిర్మాణాలు చాలావరకు పూర్తి కావడంతోపాటు, సిసి రోడ్డు సైతం వేయడం జరిగింది అన్నారు. అనంతరం వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఈ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ పట్ల నిర్లక్ష్యం కారణంగా నేటికీ లబ్ధిదారులకు వినియోగించుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. కాలనీలో డ్రైనేజీ, త్రాగునీటి సంబంధించి పనులను పూర్తిచేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ నియోజవర్గంలోనే ఓ మోడల్ హౌసింగ్ కాలనీగా తీర్చిదిద్దడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే ఈ ఇండ్లు ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ రమణారెడ్డి, ఏఈ వాసుదేవ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కమీషనరా,,,,,కమీషన్ దొరా?

**(మొదటి పేజీ తరువాయి)**వివాదాలకు కారణమవుతున్న అధికారి ఎవరో అనుకుంటున్నారా మన రాజంపేట మున్సిపల్ కమిషనర్ . ఈయన వచ్చినప్పటి నుంచి ఒకటే వివాదాలు. ఆయన వ్యవహార తీరే అందుకు కారణం. ఆయన నిర్వహిస్తున్న విధులకు, పాటించవలసిన నిబంధనలకు, పాటిస్తున్న నిబంధనలకు, వ్యవహరిస్తున్న తీరుకు, ప్రస్తుతం రాజంపేటలో నెలకొన్న సమస్యలకు పొంతనే ఉండదు. ఎందుకంటే ఆయన కు ప్రజా ప్రతినిధులతో కానీ, మున్సిపల్ కౌన్సిలర్ తో కానీ, ప్రభుత్వ ఆదేశాలతో కానీ ఎటువంటి పని లేదు. తన పని తాను చేసుకుపోతూ నిబంధనలకు పాతర వేస్తూ అంతా నా ఇష్టం అంటూ వివాదాలకు కేంద్ర బిందువు అవుతున్నారు.

**ఈయన చేసిన కొన్ని విషయాలు**

ఆరు నెలల క్రితం మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం నందు 6 లక్షల రూపాయలు వాహనాల రిపేర్ల కొరకు తీర్మానించారు. అయితే సార్ టెండర్ పిలవకుండా తనకు అనుకూలమైన అధికారి ద్వారా రిపేర్లు చేయిస్తూ అధిక బిల్లులతో దోచుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అలాగే మున్సిపల్ పరిధిలోని చికెన్ వేస్ట్ తొలగింపును టెండర్ ద్వారా గాని, ఆక్షన్ ద్వారా గాని నిర్వహించమని మున్సిపల్ కౌన్సిలర్స్ విన్నవించుకున్న నామినేషన్ ప్రాతిపదికన కేవలం 22 వేల రూపాయలకే మున్సిపాలిటీకి చలానా కట్టించి భారీగానే లాబ పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. అలాగే శాంతి విభాగం నందు సున్నం బీచింగ్ మరకలు మరియు వివిధ మెటీరియల్ ఏవి కూడా టెండర్ పిలవకుండా కొనుగోలు చేస్తూ బాగానే లాభపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే మున్సిపల్ ఆఫీస్ నందు సుమారు 40 మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్న కూడా ఏపీ సి ఓఎస్ అనుమతి కానీ తీసుకోకుండా తను సొంతంగా ఆరు మంది ప్రైవేటు వ్యక్తులను అనఫిషియల్ గా ఆఫీసు నందు పెట్టుకొని వారి ద్వారా ప్లాన్ అప్రూవల్, న్యూ అసైన్మెంట్, టిటిపి, జనన మరెన్నో ధ్రువీకరణ పత్రాలను ఇచ్చేందుకు నియమించడం పట్ల సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. అలాగే అన్నమయ్య వాటర్ స్కీం నీటి సరఫరాను విషయంలోనూ సారు వారి నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. దీనికి తోడు రాజంపేట మున్సిపాలిటీలో అపరిశుభ్రత తాండవిస్తూ, కనీసం చెత్త తీసుకువెళ్లేందుకు కూడా వాహనాలను ఏర్పాటు చేయలేక చేతులెత్తేసిన ఘనత ఈ కమిషనర్ కే దక్కుతుందని పలువురు విమర్శిస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడం విషయంలో ఈయన నిర్లక్ష్యం అంతా ఇంతా కాదు. మొత్తానికి కమిషనర్ గా రాజంపేటను అభివృద్ధి పథంలో నడపాల్సిన అధికారి కమిషన్ దొర గా మారిపోయి, ప్రజలకు, నాయకులకు అందుబాటులో లేకుండా కేవలం నియంతల వ్యవహరిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కమిషనర్ తీరుపై జిల్లా అధ్యక్షుని ఆగ్రహం,,,**

రాజంపేట మున్సిపల్ కమిషనర్ తీరుపై టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంను కూడా ఈ కమిషనర్ నిర్లక్ష్యం చేస్తున్నాడని, రాజంపేట ప్రజలకు మంచి పరిపాలన అందించాలనే మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ఉంటే ప్రభుత్వ ఆదేశాలను కూడా పట్టించుకోకుండా సొంత పైత్యంతో ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వలన రాజంపేట మున్సిపాలిటీలో సమస్యలు ఎక్కడికి అక్కడ తిష్ట వేసి దర్శనమిస్తున్నాయని, ఎన్నిసార్లు చెబుతున్నా కమిషనర్ తీరు మార్చుకోవడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కమిషనర్ పై ఉందని, అలాగే ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, నిబంధనల మేర వ్యవహరించాలని ఆయన మున్సిపల్ కమిషనర్ ను గట్టిగా హెచ్చరించారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే అధికారులు లాభపడతారేమో కానీ ప్రజలకు మేలు జరగదని, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ఎటువంటి చర్యలు చేసినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని చమర్తి హెచ్చరించారు. మొత్తానికి రాజంపేట మున్సిపల్ కమిషనర్ రాజంపేటలో అడుగుపెట్టినప్పటి నుండి వివాదాలతోనే సహవాసం చేస్తూ రాజంపేట అభివృద్ధి మాట అటు ఉంచితే మున్సిపాలిటీ గాలికి వదిలేసారు. ఇప్పటికైనా ఆయనపై ఉన్నతాధికారులు విచారించి చర్యలు తీసుకుని రాజంపేట మున్సిపాలిటీ గాడిలో పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# వైజాగ్ ఉక్కు ప్రైవేటీకరణ ఆపడం పవన్ కే సాధ్యం

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** చిట్వేలు జనసేన పార్టీ కార్యాలయంలోమాట్లాడుతూ విశాఖ పరిశ్రమ కేవలం పరిశ్రమ కాదు అని ఆంధ్రులు ఎంతో పోరాటం, త్యాగాలు చేసి సాధించుకున్నదని ఆంధ్రులకు, వారి మనోభావాలకు సంబంధించిన విషయం అని అన్నారు. ఆంధ్రుల మనోభావాలను గౌరవించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ కు 11,440 కోట్లు కేటాయించడంఎంతో హర్షణీయమని వారికి పవన్ కళ్యాణ్ తరపున మాదాసు నరసింహరైల్వే కోడూర్ జనసేన పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.గత ప్రభుత్వ వైఫల్యాలు వలన స్టీల్ ప్లాంట్ నష్టాల్లోకి వెళ్లిందని, అలా నష్టాల్లోకి వెళ్లిన స్టీల్ ప్లాంట్ ని లాభాలు తీసుకొచ్చే ప్రయత్నం చేయకుండా, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగితే అందులో ఉండే భూములను కొట్టివేయొచ్చని గత ప్రభుత్వం పన్నాగం పన్నిందని అన్నారు. కానీ మొదటి నుంచి పవన్ కళ్యాణ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉన్నారని, కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి ప్రైవేటీకరణను ఆపడంలో పవన్ కళ్యాణ్ కృషి ఎనలేనిదని తెలియజేశారు. 27-01-2021 వ తేదీన వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ గురించి కేంద్ర ప్రభుత్వం దగ్గర ప్రస్తావన వచ్చింది. వెంటనే పవన్ కళ్యాణ్ కేంద్ర



మంత్రి అమిత్ షాని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఆంధ్ర రాష్ట్ర ప్రజల మనోభావాలకి వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఎంత ముడిపడి ఉందో వారికి తెలియజేసి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. అలాగే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడంతో పాటు స్టీల్ ప్లాంట్ కు ప్రత్యేక గనులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగస్తులకు మద్దతుగా వారు చేస్తున్న నిరాహార దీక్షకు పవన్ కళ్యాణ్ మద్దతు ఇచ్చిన సంగతి మనందరికీ తెలిసిందే అని అన్నారు. అదేవిధంగా మంగళగిరి పార్టీ కార్యాల యంలో కూడా వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడం గురించి పవన్ కళ్యాణ్ రిలే నిరాహార దీక్ష చేపట్టిన సంగతి మనందరికీ తెలిసిన విషయమే అని అన్నారు. ఈ విధంగా పవన్ కళ్యాణ్ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపడంలో వారి పాత్ర ఎంతో ముఖ్యమైనదని, ప్రైవేటీకరణను ఆపడానికి పవన్ కళ్యాణ్ మాత్రమే కారణమని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. అలాగే కొంతమంది వైసీపీ నాయకులు కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కోసం 11,440 కోట్ల రూపాయలు ప్రకటించి నబ్వెంటనే అనేక రకాలుగా విశ్లేషణలు మొదలు పెట్టారని, అందులో కొంత మంది డబ్బులు కేటాయిస్తే ప్రైవేటీకరణ ఆగినట్టేనా అని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారని, అలాంటి వాళ్ళకి ప్రైవేటీకరణ చేసే ఏ కంపెనీకి కూడా కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించదని, అది కనీస జ్ఞానం అని, ఆ మాత్రం కూడా వైసిపి నాయకులకు లేకపోవడం వారి మిడిమిడి జ్ఞానానికి నిదర్శనం అని అన్నారు. వైసిపి వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి హామీ తీసుకురాలేకపోయారని, కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్ది నెలల్లోనే వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం కావలసిన నిధుల్ని కేంద్ర ప్రభుత్వం నుంచి రాబట్ట గలిగారని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా మరోసారి స్టీల్ ప్లాంట్ విషయంలో ఎనలేని కృషిచేసిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి రైల్వే కోడూరు జనసేన పార్టీ తరపున మరియు ఆంధ్ర రాష్ట్ర ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు మాదాసు నరసింహ తెలియజేశారు.

# డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి అదనపు బాధ్యతలు



– అనిబెసెంట్ ఓల్డ్ స్టూడెంట్ సర్వీస్ యాక్టివిటీ అధ్యక్షుడిగా ఎంపిక

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** బెసెంట్ థియోసోఫికల్ కాలేజ్ పూర్వ విద్యార్థుల ట్రస్ట్ వార్షిక జనరల్ బాడీ మీటింగ్ ఆదివారం జరిగింది. ఈ సంద ర్భంగా అని బెసెంట్ ఓల్డ్ స్టూడెంట్ సర్వీస్ ఆక్టివిటీ అధ్యక్షుడిగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా గంగారపు గౌతంరెడ్డి, ఉపాధ్యక్షులుగా నాగార్జున బాబు (గాంధీ), జనరల్ సెక్రెటరీగా మేకల రాజశేఖర్ రెడ్డితోపాటు పలువురు కార్యవర్గ సభ్యులను నియమించారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ బిటి కాలేజి పూర్వ విద్యార్థిగా పెద విద్యార్థులు విద్యాబివృద్ధికి విద్యా సామాగ్రి అందజేయడంతో పాటు, ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఉచిత వైద్య శిభిరాలు ఏర్పాటు చేయడంతో మందులను అందజేస్తామని తెలిపారు.అంతే కాకుండా శత సంవత్సరాల చరిత్ర కలిగిన కళాశాల పూర్వ విద్యార్థులుగా తమంతా కలసి కళాశాల పేరును మరింత ఇను మడింప జేయడం తో పాటు పూర్వ వైభవం తీసుకు రావడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలోజనసేనపార్టీనాయకులు రాందాస్ చౌదరి,మార్వారి శశిధర్ రావు,ఎంపిటిసి ఉదయ్ కుమార్,మాజీ సైనికుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు,మలిగిమధుసూదన్‌రెడ్డి,మాజీకౌన్సిలర్‌మధుసూదన్ రెడ్డి,కరస్పాండెంట్ డాక్టర్ వై యస్ మునిరత్నం,యువ నాయకుడు,సాయి శేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు

# క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మంత్రి

**చిన్నమండెం మేజర్‌న్యూస్** : క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం చిన్న మండెం మండలం, మల్లూరు గ్రామంలో మల్లూరు యూత్ అసోసియేషన్‌లి వారి ఆధ్వర్యంలో నిర్వహిం చిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు మంత్రి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లా సానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు క్రీడలలో



పాల్గొని తమ శరీర దారుఢ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు.క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి ఓడినవారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. రాయచోటి నియోజక వర్గంలో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించి ఈ ప్రాంతానికి క్రీడలలో మంచి గుర్తింపు తీసుకు రావడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి క్రికెట్ నిర్వాహకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 25000, రెండవ బహుమతి 15 వేల రూపాయల నగదు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరాలతో ప్రజలు విలవిల

జ్వరాలతో మరణాలు – వేగంగా చర్యలు చేపట్టాలి అంటున్న ప్రజలు

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్:** కడప జిల్లా ఒంటిమిట్ట మండలం చింతరాజు పల్లి గ్రామపంచాయతీలో పత్రపల్లి గ్రామం మరియు అరుంధతి వాడలో గత 15 రోజులుగా విష జ్వరాలతో ప్రజలు విలువలాడుతున్నారు. స్థానిక ప్రధమ చికిత్స కేంద్రాలలో వైద్యం చేయించుకున్న జ్వరాలు అదుపులోకి రాకపోవడంతో బాధితులు మంచాన పడుతున్నారు. ఇటీవల నిరుపేద వికలాంగుడైన చీకటి రఘురాం జ్వరంతో మరణించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పూట గడవని పరిస్థితుల్లో రఘురాం కుటుంబం నేడు కొట్టుమిట్టాడుతుంది. జ్వరాల బారిన పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించి జ్వరాలు ప్రబలకుండా మంచి వైద్యాన్ని అందించాలని, అలాగే కల్తీ నీరు లేకుండా చర్యలు చేపట్టి వ్యాధుల నివారణకు అధికారులు శ్రద్ధ చూపాలని ప్రజలు కోరుతున్నారు.



## సంక్రాంతి పండుగ వేళ పరవశించిన పల్లెసీమలు

– వైకాపా మదనపల్లి నియోజకవర్గం సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహ్మద్



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గం,నిమ్మనపల్లి మం డలం ముష్టూర్ పంచాయతీ నందు సర్పంచ్ చిన్నరాయుడు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు మదనపల్లె నియోజక వర్గం వైఎస్‌ఆర్సిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రైతుల జీవితాల్లో సరికొత్తఆనందాన్నినింపిందన్నారు.ఈపండుగతోపల్లెసీమలు పులకించా యనిపేర్కొన్నారు.అనంతరంనిమ్మనపల్లిమండలనాయకులు కార్యకర్తలతో సమావేశమై భరోసా కల్పించారు.అంతకు ముందు నిస్సార్ అహ్మద్‌కు స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ సిం గల్ విండో అధ్యక్షులు రెడ్డి శేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు దొర, గంగా ధర్ మదనపల్లి నాయకులు ఈశ్వర్ నాయక్,మహేష్ బాబు, చరణ్, సిటిజన్ బాషా,మాజీ సైనికులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

## ఏక సభ్య కమిటీకి మాదిగ సోదరులు తరలిరండి

తంబళ్లపల్లి ఇంచార్జ్ వేటా మల్లికార్జున



**తంబళ్లపల్లె జనవరి 19 మేజర్‌న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిటీ ఈనెల 21వ తేదీన అన్నమయ్య జిల్లాకు రానున్నదని ప్రతి ఇంటి నుండి మాదిగ సోదరులు ఎస్సీ వర్గీకరణ సాధన కోసం తరలి రావాలని ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లి ఇంచార్జ్ వేటా మల్లికార్జున పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన గోపి దిన్నె, ఆర్ ఎన్ తాండ, కొటాల, జుంజురపెంట పంచాయతీలలోని దళితవాడలలో పర్యటించి దశాబ్దాలుగా మాదిగలు రిజర్వేషన్లకు దూరంగా అన్ని రకాలుగా అణచివేయబడ్డారని ఇప్పటికైనా వర్గీకరణ ద్వారా మన హ క్కుల కోసం పోరాటం చేయాలన్నారు.ఎస్సీ వర్గీకరణ ప్రాధాన్యతను, మన భావితరాల కోసం ఏక సభ్య కమిటీ ముందు తమ పడిన సమస్యల గోడు చెప్పుకుందామని మాదిగ సోదరులకు హితబోధ చేశాడు. ఆయన వెంట జగదీష్, శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు పాల్గొన్నారు.

## గుంతలు బాబాయ్ గుంతలు

కాపాడండి అంటున్న ప్రయాణికులు

**రైల్వేకోడూర్(రూరల్)మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు మండల పరిధిలోని ప్రధాన రహదారి నరకాన్ని చూపిస్తున్నదని ప్రయాణికులు వాహనదారులు బోరున విలపిస్తున్నారు. గత నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన రహదారికి మరమ్మత్తులు చేసి పూర్తిస్థాయి లో లేకుండా చేస్తామని చెప్పి పండగ తర్వాత కూడా ఎటువంటి మర మ్మత్తులు చేయకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మైసూర్వారిపల్లెకు వచ్చిన సందర్భంలో గంటాపదంగా ప్రజల సమక్షంలో పూర్తిగా రోడ్డు ప్రమాదాన్ని అరికడతా మని చెప్పి కూడా ఎటువంటి ప్రయోజనాలు చేకూరలేదని నియోజక వర్గ ప్రజలు పూర్తిగా అసంతృప్తి నీ వెలుబుచ్చుతున్నారు. రైల్వేకోడూరు నుండి కుక్కల దొడ్డి జిల్లా సరిహద్దు ప్రాంతం వరకు పూర్తిస్థాయిలో ప్రయాణం చేయాలంటే ప్రయాణికుల్లో దడదడలు కలుగుతున్నాయి. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలే కాకుండా వాహనాల పూర్తిస్థాయిలో దెబ్బతిని పోతున్నాయని కూడా వాహనదారులు ఆరోపిస్తున్నారు. అధికా రంలో ఉండి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ కూడా నెరవేరక పోవడం పట్ల ప్రయాణికుల లో ఒకింత ఆగ్రహాన్ని వెలబుచ్చుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు ముఖ్యమంత్రి ఆదేశాలను పాటించి గుంతలను వేగవంతంగా పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
20 జనవరి 2025

# మరమ్మత్తులకు నోచుకోని బోరులు, చేదబావులు



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పంచాయతీ పరిధిలోని 10 బోర్లు, ఐదు చేద బావులు మరమ్మత్తులకు నోచుకోక నిరుపయోగంగా ఉన్నాయి. దీనివల్ల పట్టణంలో త్రాగునీటి కొరత ఏర్పడింది. బోర్లలోను చేద బావులను తగినన్ని నీరు ఉన్నప్పటికీని పాలకవర్గాలు పట్టించుకోలేదు. సుమారు 70 సంవత్సరాలకు మునుపు అప్పటి పంచాయతీ అధికారులు 8 ప్రాంతాలలో త్రవ్వించారు. వాటిలోని నీటిని తోడుకోవడానికి అనుకూలంగా ఏర్పాటు చేశారు అప్పటిలో జనాభా తక్కువగా ఉండటం తోను చేద బావులలో మీరు సమృద్ధిగా ఉండడంతో నీటి కొరత ఏర్పడలేదు. జనాభా పెరగడంతో పంచాయతీకు ఆదాయం కూడా పెరిగింది. 20 సంవత్సరాలలో 50 బోర్లు ఏర్పాటు చేశారు. వీటిలో పది బోర్లు మరమ్మత్తులకు నోచుకోలేదు. వాటిలో నీరు సమృద్ధిగా ఉన్నప్పటికీని అవి నిరుపయోగంగా ఉన్నాయి. పాత బస్టాండు వద్ద ఉన్న చేదబావిని ప్రస్తుత సర్పంచ్ హబీబ్ భాష మూసివేసి ఆ స్థలాన్ని విశ్రాంత మిలిటరీ ఉద్యోగులకు దానం చేశారు. రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న చేదబావిని పూడిపించి అండర్ బ్రిడ్జి నిర్మాణం చేయించారు. కటుకాల వీధిలో ఉన్న బావిని కూడా ఆ వీధి వారు మూసివేశారు. గాంధీ వీధిలో రెండు బావులు , ప్రకాశం వీధిలో ఒక బావి నిరుపయోగంగాఉన్నాయి. చెత్తాచెదారంతో బావిలో నీరు కలుషితమయ్యాయి. ఈ బావులలో పూడిక తీసి నీటిని శుద్ధం చేస్తే అవి తాగునీటికి ఉపయోగ పడతాయి. కటుకల వీధిలో ఉన్న బోరు, ఆర్టీసీ నల్లగుట్ట లో ఉన్న బోరు, బస్టాండ్ ఆవరణంలో పంచాయతీ కాంప్లెక్స్ ఆనుకుని ఉన్న బోరు, కోటపల్లి లో రోడ్డు పక్కన ఉన్న బోరు, లైబ్రరీ క వెళ్లే దారిలో ఉన్న బోరు నిరుపయోగంగా ఉన్నాయి. ఇవన్నీ ఈ బోర్లన్నీ, బావులు మరమ్మత్తులు, పూడికలు తీయించడానికి పాలకవర్గానికి తీరుబాటు లేదు. గత ఆరు నెలలకు మునుపు పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన గురు మోహన్ గ్రేడ్ వన్ అధికారిగా చెప్పుకుంటున్న ఆయన పంచాయతీ అభివృద్ధిపై శ్రద్ధ చూపకుండా ఆయన మరమ్మత్తులకు నోచుకోని బావులు బోర్లపై చొరవ చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# డాక్టర్ స్వాతి చక్రపాణి సేవలు అమోఘమైనవి

– స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**మదనపల్లె,మేజర్న్యూస్ :** స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా నిర్వహించబడుతున్నటువంటి అక్షర యజ్ఞం స్టడీ సెంటర్లని ముందుకు నడిపించడంలో ముఖ్యపాత్ర వహిస్తున్న డాక్టర్ శంకారపు స్వాతి చక్రపాణి (ఏపీడిఓ,స్ఫూర్తి ఫౌండేషన్)ని అక్షర యజ్ఞం ప్రాజెక్ట్ డైరెక్టర్ వావిలాల తేజస్విని తిరుపతి శబరి ఆశ్రమం నందు శాలువాతో సన్మానం చేశారు.స్ఫూర్తి సభ్యులు మరియు అక్షయ యజ్ఞం టీచర్స్ ప్రశంసలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ ఎంతోమంది జీవితాల్లో వెలుగు నింపుతున్న వావిలాల తేజస్విని సేవామార్గంలో నాకు కూడా కలసి ప్రయాణించే అవకాశం ఇచ్చినందుకు తేజస్విని వావిలాలకి స్ఫూర్తి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.వారి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని చేస్తామని డాక్టర్ స్వాతి చక్రపాణి స్పష్టం చేశారు.



# మిట్స్ మెకానికల్ విద్యార్థుల అద్భుత ఆవిష్కరణ



– పోర్టబుల్ థర్మోఎలెక్ట్రిక్ రిఫ్రిజిరేషన్ వ్యవస్థ రూపకల్పన

**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనంత రామన్.ఎల్ డాక్టర్ డి.అరుణ్ కుమార్ మార్గదర్శకత్వంలో తక్కువ ఖర్చుతో కూడిన పోర్టబుల్ థర్మోఎలెక్ట్రిక్ రిఫ్రిజిరేషన్ వ్యవస్థను విజయవంతంగా రూపొందించి అభివృద్ధి చేశారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో సమర్థవంతమైన పర్యావరణ అనుకూల శీతలీకరణ పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్ను పరిష్కరించడం ఈ వినూత్న ప్రాజెక్టును తయారీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరము చదువుతున్న ఎ.ధనుష్,బి.రాజ్ కుమార్ నాయక్, బి.సూర్యనారా యణ, ఎ.వెంకట సుబ్బయ్య సి.సోలమన్ రాజ్ లతో కూడిన విద్యార్థుల బృందం, కాంపాక్ట్ శక్తి–సమర్థవంతమైన శీతలీకరణ వ్యవస్థను రూపొందిం చడానికి పెల్టియర్ ప్రభావాన్ని ఉపయోగించారని,పెల్టియర్ ప్రభావం రెండు అసమాన కండక్టర్ల ద్వారా విద్యుత్ ప్రవాహాన్ని పంపడం,దీని ద్వారా ఉష్ణోగ్రత వ్యత్యాసాన్ని సృష్టిస్తుందని,తక్కువ–ధర మరియు నమ్మదగిన శీతలీకరణ అవసరమయ్యే అనువర్తనా లకు ఆదర్శవంతమైన పరిష్కారంగా మారుతుంద న్నారు. ఈ వినూత్న వ్యవస్థ 2.3 డిగ్రీల సెల్సియస్ 10 డిగ్రీల సెల్సియస్ మధ్య నిర్దిష్ట ఉష్ణోగ్రతను నిర్వహించగలదని, 3ఎల్/మిన్ (లీటర్స్) ఉష్ణ తిరస్కరణ రేటుతో,3 నిమిషాల్లో శీతలీకరణను సాధి స్తుంది కనీసం30నిమిషాలపాటుఉష్ణోగ్రతను నిలుపుకుంటుం దన్నారు.ఆహార సంరక్షణ, వ్యాక్సిన్ నిల్వ,వైద్య సేవలు మరియు ఎలక్ట్రానిక్ పరికరాల శీతలీకరణ వంటి రంగాలలో శీతలీకరణ కోసం పెరుగుతున్న ప్రపంచడిమాండ్కు ప్రతి స్పందనగా ఈ ప్రాజెక్టును తయారీ చేసినట్లు విద్యార్థులు తెలిపారు. సాంప్రదాయ శీతలీకరణ వ్యవస్థలు కార్బన్ డయాక్సైడ్ (సీఓ2)ఉద్గారాలకుగణనీయంగా దోహదం చేస్తాయని,ఇది వాతావరణ మార్పు గ్లోబల్ వార్మింగ్కు దారితీస్తుందన్నారు.ఈ థర్మోఎలెక్ట్రిక్ శీతలీకరణ వ్యవస్థవ్యర్థ శక్తిని ఉపయోగించదగిన శీతలీకరణగా మార్చడం ద్వారా పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాన్ని అంది స్తుంది, దీర్ఘకాలిక విశ్వసనీయత కనీస నిర్వహణను అందిస్తుందన్నారు.తయారు చేసిన విద్యార్థులను మరియు అధ్యాపకులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

# సమాజాన్ని చైతన్యపరిచిన అభ్యుదయవాది యోగి వేమన

– జయంతి ఉత్సవాల వేళ కొనియాడిన ప్రముఖులు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో యోగివేమన జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. బెంగళూరు రోడ్డులో స్థానిక రెడ్డి భవన్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగువారి చరిత్ర,సంస్కృతి,సాహిత్యాలలో విశిష్టమైన స్థానం కలిగిన మహనీయుడు ప్రజాకవి యోగి వేమన అన్నారు.ఆయన రచనల ద్వారా సమాజాన్ని చైతన్య పరిచిన అభ్యుదయవాది,సంఘసంస్కర్త,సాహితీ వేత్త అని కొనియాడారు.కులాలు,మతాలు,ప్రాంతీయ భేదాలు,లింగ వివక్ష లేకుండా ప్రతిమనిషీ మానవీయ విలువలతో ఎలా బతకాలో చెప్పిన మానవవాది వేమన అని పేర్కొన్నారు.యోగి వేమన జయంతిని పురస్కరించుకొని ఘన నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కనుగొండ మద్దిరెడ్డి,మాజీ అధ్యక్షులు టి.రామచంద్రారెడ్డి,ఉపాధ్యక్షులు వి.సాంబశివారెడ్డి, జాయింట్ సెక్రెటరీ కె.సుధాకర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి,కమిటీ సభ్యులు అడ్వకేట్ శేషారెడ్డి,తట్టి శ్రీనివాసులు రెడ్డి,కరుణాకర్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,మస్తాన్ రెడ్డి,సుబ్బారెడ్డి, దేవేందర్ రెడ్డి,చంద్రారెడ్డి,జయ నారాయణ రెడ్డి,జయచంద్రారెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,రంగారెడ్డి,రామలింగారెడ్డి,సురేందర్ రెడ్డి,కో–ఆర్డినేటర్ ఎన్.సాంబశివారెడ్డి మరియు మాధవ రెడ్డి తరితరులు పాల్గొన్నారు.



# ఆలయాలను శుభ్రం చేయడమే స్వచ్ఛ ఆంధ్ర సంకల్పం



**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** హిందూ దేవా ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీచెన్నకేశవస్వామి దేవస్థానం మరియు ఆంజనేయ స్వామి దేవస్థానం,శివాలయం నందు ఆదివారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శుభ్రం చేశారు. దేవాదాయ శాఖ ఏవో మునిరాజు,చెన్నకేశవ స్వామి ఆలయ పూజారి చెన్నకేశవులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అన్నారు.స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఆలయాల్లో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు తొలగించడం జరిగిందన్నారు.అదేవిధంగా జిల్లాలోని ఆలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# మానవతా ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ విజయవంతం



**సుండుపల్లి మేజర్న్యూస్ :** మానవతా సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి వినూత్న ప్రసాద్ న్యూరో అండ్ స్పేస్ సెంటర్ సహకారంతో కీర్తిశేషులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారి ఏడవ వర్ధంతి సందర్భంగా మండల ప్రాథమిక పాఠశాల సుండుపల్లి నందు ఈరోజు నిర్వహించిన వైద్య శిబిరంలో దాదాపు 150 మంది పైన రోగులు రావడం జరిగింది అవసరమైన మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది ఈ వైద్య శిబిరంలో కడప నుంచి విచ్చేసిన సీనియర్ దంత వైద్య నిపుణులు ఆర్ శ్రీధర్ రెడ్డి తో పాటు తిరుపతి వినూత్న ప్రసాద్ న్యూరో అండ్ స్పేస్ సెంటర్ వైద్యులు వినూత్న ప్రసాద్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్ రెడ్డి మరియు రాయవరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత గారితో పాటు మానవత సంస్థ చైర్మన్ ఎం గంగిరెడ్డి ప్రెసిడెంట్ మహబూబ్ బాషా సెక్రటరీ హరికుమార్ డైరెక్టర్లు రవీంద్రనాథ్ రెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణంరాజు, శ్రీధర్ రెడ్డి,రామకృష్ణారెడ్డి, నరసింహ, సుబ్రమణ్యం, అమృనాయక్, శంకర్ నాయక్, సూరి మొదలగు మానవతా సభ్యులందరూ పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర సీఎం చంద్రబాబు లక్ష్యం

– టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్

**నిమ్మనపల్లె,మేజర్న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ పేర్కొన్నారు.నిమ్మనపల్లి మండలం రాచవేటివారిపల్లి గ్రామపంచాయతీ ఆచార్లపల్లిలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మధు ఆధ్వర్యంలో ఆర్.జె.వెంకటేష్ అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారని అందులో భాగంగా కడప జిల్లా మైదుకూరులో స్వచ్ఛ ఆంధ్రకు శ్రీకరం చుట్టారన్నారు.ప్రతి ఒక్కరూ పరిసరాలను,తన ఇంటిని శుభ్రపరచుకుని పరిసరాలను శుభ్రంగా ఉంచాలని తద్వారా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాకారమవుతుందన్నారు.ఆరోగ్యమే మహా భాగ్యమని స్వచ్ఛత పాటించిన చోట ఎటువంటి అనారోగ్య సమస్యలు రావని,కావున ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను తప్పనిసరిగా ఉపయోగిం చాలని,బహిరంగ మలవిసర్జన చేయకూడదని శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీఅధ్యక్షులుమల్లికార్జున,ఇంచార్జ్ఉదయ్కుమార్,శంకర, పంచాయతీ సెక్రెటరీ మారెప్ప,వెలుగు సిసి,సంఘమిత్రలు,ప్రజలు పాల్గొన్నారు.



# బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలి

**బీసీ సంక్షేమ సంఘం ఆవిర్భావ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు**




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ పర్యటనలోని ఉన్నందున, ఈ సంవత్సరం నుండి దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణంలో బీసీ కులగన చేపట్టి జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీ రిజర్వేషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని, బీసీ కులాల లెక్కలు కేంద్రం చేపట్టేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు అమిత్ షాతో చర్చించి కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావులు డిమాండ్ చేశారు.స్థానిక జమ్మలమడుగు పట్టణ కేంద్రంలో చౌడేశ్వరి కళ్యాణ మండపంలో జమ్మలమడుగు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ఆవిర్భావ సమావేశం జరిగింది, నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చౌడం జొల్లు కొండయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశనీకి ముఖ్య అతిదులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్‌రావులు హాజరయారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్టం లో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఆ హామీనీ నిలబెత్తుకోవాలంటే జాతీయస్థాయిలో బీసీ కులగణన జరిగితేనే ఇది సాధ్యమవుతుందని వారు అన్నారు. జాతీయ స్థాయిలో కులగలను జరగడానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి కులగరణ జరిగేలా జనాభా దామషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.బీసీల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు మొదటి నుండి అన్యాయం చేస్తున్నారని ఈ అన్యాయాన్ని సరిదిద్దాలంటే బీసీలకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని, నామినేటెడ్ పోస్టులలో, పాలన పదవుల్లో బీసీలకు 50 శాతం వాటా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కడప జిల్లాకు వైఎస్ఆర్ జిల్లా, కృష్ణాజిల్లాకు ఎన్టీఆర్ జిల్లాగా పేరు పెట్టిన విధంగానే బీసీల ఆకాంక్షలను గౌరవించి రాష్ట్రంలోని ఏదైనా నూతన జిల్లాకు సర్దార్ గౌతమిస్తున్న పేరు పెట్టాలని ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేయబోయే విమానాశ్రయానికి వారి పేరు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. కడప జిల్లా నుండి బీసీలకు రాజకీయంగా అవకాశాలు రావడం లేదని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఒకటి మాత్రమే బీసీలకు అవకాశం ఇచ్చారని, మిగతా 5 ఎమ్మెల్యేలు అగ్రకులానికి సంబంధించిన వారే ఉండడం శోచనీయమన్నారు అలాగే జమ్మలమడుగు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు 16 మంది శాసనసభ్యులైతే ఒక్కరు మాత్రమే బీసీలకు అవకాశం వచ్చిందని, మిగతా 15 సార్లు రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన వాళ్లే జమ్మలమడుగును రాజకీయంగా హస్తగతం చేసుకున్నారని వారు తెలిపారు రాజకీయ పార్టీలకు అతితంగా బీసీలంతా ఏకమై రాయితీలతో రాజీ పడకుండా రాజకీయ అధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా జమ్మలమడుగు మాదిరిగానే నియోజకవర్గాల సదస్సులు ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ జెండా ఎగరవేస్తామని, బీసీ హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేస్తామని వారు ప్రకటించారు.ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, జిల్లా ఐక్యవేదిక అధ్యక్షులు బొర్రా రామఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, నాయకులు బడిగించల చంద్రమౌళి, కార్య నిర్వాహక అధ్యక్షులు కాట రామదాసు, శిగమల్లు కృష్ణమూర్తి, మేడికుర్తి జీవన్ కుమార్‌తో పాటు నియోజకవర్గంచౌడం జొల్లు కొండయ్య నియోజకవర్గం అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం నుండి పెద్ద ఎత్తున వేలాదిమంది బీసీలు ఈ సభకు హాజరయ్యారు.

# గ్రానైట్‌తో ఆలయ నిర్మాణ పనులు

**వెల్లాల పుణ్యక్షేత్రానికి చేరుకున్న రాయి**



రాజుపాళెం, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వెల్లాల పుణ్యక్షేత్రంలోని పురాతన శ్రీ సంజీవరాయస్వామి ఆలయ పునఃనిర్మాణానికి గ్రానైట్ రాయిని సిద్ధంగా ఉంచారు ఈ ఆలయ పునః నిర్మాణానికి దేవస్థానం నిధులతో కలిపి దేవదాయ శాఖ రూ3.55 కోట్లు నిధులు మంజూరు చేసింది మూలవిరాట్ శ్రీ సంజీవరాయ స్వామి రాతి విగ్రహాన్ని అక్కడనుండి కదపకుండా ఇనుప రేకులతో పటిష్టపరిచి గుణాద్రిపనులు చేపట్టారు గుణాద్రి నుండి 15 అడుగుల మేర ఎత్తులో ఆలయ నిర్మాణం గ్రానైట్ రాయితో రూపు దిద్దుకోనుంది గర్భాలయం అంతరాలయం మహా మండపం నిర్మాణాలు చేపడతారు ఇప్పటికే సంబంధిత కాంట్రాక్టర్ గ్రానైట్ రాయిని వెల్లాలకు తరలించారు ఆలయ నిర్మాణం గ్రానైట్ రాయితో అద్భుతంగా నిర్మించనున్నారు ఈ ఆలయ పునః నిర్మాణాం తోపాటు శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పునః నిర్మాణానికి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కృషితో నిధులు మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి

# క్రీడల వల్ల మానసిక ఉల్లాసానికి తొలిమెట్టు..!

**మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి- అర్బన్ ఎస్ఐ రవికుమార్**





బద్వేల్, మేజర్‌న్యూస్. క్రీడల వల్ల యువతకు మానసిక ఉల్లాసానికి తొలి మెట్టు అని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అన్నారు.బద్వేల్ పట్టణంలో మొట్టమొదటిసారిగా కడపజిల్లా మెగా సెటిల్ టోర్నమెంట్ కార్యక్రమంలో భాగంగా నాన్ మెడలిస్ట్ ఓపెన్ క్యాటగిరి నందు మెగా షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవికుమార్‌లు మెగా టోర్నమెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత పెడదోవన పడకుండా క్రీడలపై ఆసక్తి చూపించి ముందుకు సాగాలని వారు పేర్కొన్నారు. అదేవిధంగా టోర్నమెంట్లు నిర్వహించేటప్పుడు యువత గెలుపు ఓటములను ఒక స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఓటమి చెందిన వ్యక్తులు రాబోయే టోర్నమెంట్‌లకు విజయానికి తొలి మెట్లఅని అన్నారు. టోర్నమెంట్ నిర్వహించే గ్రూపు సభ్యులు సమన్వయంతో పక్కా ప్రణాళికతో నిర్వహించాలని. టోర్నమెంట్‌లో పాల్గొనే వారికి ఎలాంటి అసౌకార్యాలు కలిగించకుండా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేవలం ఆటకు మాత్రమే విలువ ఇచ్చి క్రీడాకారులు ముందుకు సాగాలని మున్సిపల్ కమిషనర్, ఎస్ఐ ఏమాత్రం క్రీడలలో పక్షపాతం లేకుండా జరిపించాలని ఆర్గనైజర్ కమిటీ వారికి సూచించారు. వీటిలో భాగంగా క్రీడాకారులందరికి అభినందనలు తెలిపారు. అనంతరంసూపర్ సిక్స్ మెగా టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి సూపర్ సిక్స్ విన్నర్స్‌కి సునీల్ యాదవ్ టీం మొదటి బహుమతి గెలుచుకుంది, రెండవ బహుమతి బాబి టీం గెలుపొందగా ఈ మెగా సెటిల్ టోర్నమెంట్‌కి జిల్లా వ్యాప్తంగా 35 టీంలు పాల్గొన్నారని నిర్వహకులు తెలిపారు.ఈ టోర్నమెంట్ దిగ్విజయంగా జరిగినందుకు బద్వేల్ క్రీడాకారులు చాలా ఆనందం వ్యక్తం చేశారు. పార్లమెంటులో గెలుపొందిన సభ్యులకు మునిసిపల్ కమిషనర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి మరియు సెటిల్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ బాబి జీవన్ రెడ్డి మరియు మధు యాదవ్ గారు సూర్య రెడ్డి గెలిచిన క్రీడాకారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిని అర్బన్ ఎస్ఐ రవి కుమారుని సెటిల్ టోర్నమెంట్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

# అనకాపల్లిలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్యకు ఘన సన్మానం..!



బద్వేల్, మేజర్‌న్యూస్. కడప జిల్లా బద్వేల్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్యకు అనకాపల్లి ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళితే అనకాపల్లిలో నూతనఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుబ్బయ్యను ఆర్యవైశ్య వార్తల సంగం ప్రమాణ స్వీకారం అనంతరం వర్తక సంఘం అధ్యక్షుడు కార్యదర్శి పలువురు కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మా నించి అభినందనలు ఈ సందర్భంగా వర్తక సంఘం సభ్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్,డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిరుపేదలైనటువంటి ఆర్యవైశ్యులకు అన్ని విధాల సహకరించాలని వారికి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయించేందుకు కృషి చేయాలని వారు కోరారు.డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య మాట్లాడతూ నూతనంగా ఎన్నికైన అనకాపల్లి జిల్లా నూతన ఆర్యవైశ్య సంఘ కార్యవర్గ సభ్యుల అందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ వర్తక సంగం ఆధ్వర్యంలో సామాన్యమైనటువంటి నన్ను గుర్తించి సన్మానం చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని నేను పదవిలో కొనసాగినంత కాలం ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నూతన ఆర్యవైశ్య వర్గ సంఘం అధ్యక్షులు కార్యదర్శి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రెడ్డివెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా యోగివేమన జయంతి వేడుకలు


## వేమన స్మారకార్థం రెడ్డిసంక్షేమ సేవాసంస్థ దివ్యాంగులకు దుప్పట్లు వితరణ





పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రజాకవి, సంఘసంస్కర్త, సమాజం లోని దురాచారాలను రూపుమాపేలా నీతిపద్యాలను వేమనశతక రూపంలో అందించిన మహాకవి యోగివేమారెడ్డి జయంతి వేడుకలను రెడ్డి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డు లోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ రెడ్డినాయకులు హాలు గంగాధర రెడ్డి, విశిష్టఅతిథిగా హాజరైన విశ్రాంత డిగ్రీకళాశాల అధ్యాపకులు సారెడ్డిచంద్రశేఖరరెడ్డి తదితరులు యోగివేమన చిత్రపటానికి పూల మాలవేసి ఘననివాళి అర్పించారు. అనంతరం రెడ్డివెల్ఫేర్ సొసైటీ సహకారంతో 30మంది దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దేశం గర్వించదగ్గ మహాకవి మన కడపజిల్లావాసి కావడం మనందరి అదృష్టమని, ఆయన ప్రవచించిన నీతిపద్యాలు ప్రతి తెలుగువారి నోళ్ళలో నిత్యం నానుతుంటాయని, ఆయన కీర్తి తెలుగు ప్రజల హృదయాలలో ఆచంద్రతారార్కం చిరస్థాయిగా నిలిచి ఉంటుందని, ఆయన ఖ్యాతి అజరామరమని, ప్రశంసిస్తూ, యోగివేమారెడ్డి విగ్రహాన్ని పులివెందుల పట్టణంలో ఒక ప్రధానకూడలిలో ఏర్పాటుచేసి, భావితరాలకు యోగివేమన గొప్పతనాన్ని, వేమనశతక నీతిపద్యాలస్ఫూర్తిని తెలియజేయాలని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, విశ్రాంతఅధ్యాపకులు చంద్రశేఖర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, హిందూఉపాధ్యాయ సంఘం నాయకులు ఎన్ ఆర్ వి ప్రసాదరెడ్డి, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు యదుగూరి శ్రీనివాసరెడ్డి, రెడ్డివెల్ఫేర్ సొసైటీ పులివెందుల నాయకులు చప్పిడి కృష్ణారెడ్డి, రామాపురం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గీతా మందిరములో భాగవత ప్రవచనము





పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలో ఆదివారం సాయంత్రము గీతా మందిరంలో భాగవత ప్రవచనము నిర్వహించారు. అందులో భాగంగా భాగవతము దశమ స్కంధము పూర్వభాగములోని శ్రీకృష్ణుడు గోవర్ధన పర్వతమును ఎత్తుట అనుఘట్టమును అద్భుత వ్యాఖ్యాన సహితంగా ప్రవచనం చేశారు. ప్రవచనకర్తగా వేముల కొత్తపల్లి గ్రామ గౌరవ సర్పంచ్ శ్రీ కొప్పాల గంగరాజు గారు వ్యవహరించారు. ఆయన ప్రవచనం చేస్తూ ఇంద్రుడు తన త్రిలోక ఆధిపత్యం చేత గర్వం కలిగినటువంటి వాడై తనకు యాగం నిర్వహించలేదని గోపకులపై కోపం పూని భయంకరమైన వర్షాన్ని కురిపిస్తాడు అప్పుడు శ్రీకృష్ణుడు ఆ వర్షం భారీ నుండి గోపకులను గోవులను రక్షించడానికి గోవర్ధనగిరిని ఎత్తి (ఛత్రము) గొడుగులా పట్టుకొని వారిని అందరిని ఆ భయంకర వర్షము భారి నుండి రక్షిస్తాడు.దేవుని నమ్మిన వారికి ఆపద కలుగదని మరొకసారి నిరూపిస్తాడు. ఇంద్రుని యొక్క గర్వాన్ని అణచి హితోపదేశం చేసి పంపుతాడు అని ప్రవచనము చేశారు. ఈ కార్యక్రమంలో భాగవతులు గీతా మందిర కార్యనిర్వాహకులు,భక్తులు పాల్గొనడం జరిగింది.

# గత ప్రభుత్వంతో ఉద్యోగులు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు

## ఉద్యోగ సంఘాల ఆత్మీయ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ





కడప, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వంలో ఉద్యోగులు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొన్నా రని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ పేర్కొన్నారు. కడపలో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం సమావేశం ఆదివారం జెడ్పి హాల్లో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైనాన్షియల్ కోర్టులో నిబంధనలు ఉల్లంఘించి సిపిఎస్ ఉద్యోగుల సొమ్మును ఇతరత్రా వాటికి ఉపయోగించి అందరిని ఇబ్బందులు పెట్టారన్నారు.సిపిఎస్ ఉద్యోగులకి వాళ్ళ జీతాల నుండి 10 శాతం కట్ చేసి ప్రభుత్వము 10 శాతం కలిపి వారి అకౌంట్లలో కలప మని పీఎఫ్ ఆర్డీ చట్టం నిర్దేశించారు వాటిని కూడా చెల్లించకుండా వారి ఖాతాలలో జమ చేయకుండా ఉల్లంఘనలు గత ప్రభుత్వం చేసిందన్నారు. అనేక దపాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు.జీతాలు, పెన్షన్లు ఒకటో తారీకు చెల్లించకుండా రాజు గారి దయా ,ప్రభువుల వారి భిక్షగా మారిందన్నారు. గత్యంతరం లేక మా ఆర్థికపరమైన చెల్లిపులు చేయాలని,చట్టబద్ధంగా చేయాలని నాటి గవర్నర్‌ను కలిశానని, నాయకత్వం వహించానని నన్ను నా కుటుంబ సభ్యులను కేసులు పెట్టి వేదించారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ కుమార్, జిల్లా అధ్యక్షులు వి రఘురామ నాయుడు, జిల్లా కార్యదర్శి జె.సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎం కృష్ణ ప్రసాద్, జిల్లా ట్రెజరర్ జీవి. చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు మురళి, జిల్లా సహాయధ్యక్షులు డాక్టర్ వెంకట చంద్ర రెడ్డి, నగర అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి సతీష్, కార్యవర్గ సభ్యులు సభ్యురాలు ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మెలగాలి

## అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర



కడప, మేజర్‌న్యూస్: కడప నగరం 48 డివిజన్ కృపా కాలనీలో నూతనంగా ప్రతిష్టించిన న్యూ నేటివ్ కృపా చర్చిలో పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మల ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి ఆదివారం ప్రత్యేక ప్రార్ధనలకు నగర కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర హాజరై మాట్లాడుతూ కృపా కాలనీ నందు అన్ని వర్గాల ప్రజలకు ప్రార్థనలు చేసుకోడానికి ఎంతో అనువుగా ఉందని, పాస్టర్ మహేష్ చేస్తున్న ప్రార్ధనల వల్ల మీరందరూ దైవ ఆశీస్సులు పొందుతారన్నారు. అదే విధంగా అందరు కలిసి కట్టుగా జీవించుటలో కులమత భేదాలు లేకుండా దేశ అభివృద్ధి వైపు పయనిస్తూ ఆధ్యాత్మిక జీవితంలో ఆనందంతో ముందుకు పోవాలని పేర్కొన్నారు. . దైవజనులు పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ నూతన మందిర మొదటి ఆరాధనకు హాజరైన అధికారుల కొరకు విశ్వాసుల కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అదే విధంగా ఈ కృపా కాలనీ మందిరంలో ప్రార్ధనలు చేసిన వారందరు దైవ కృప పొందుకుని మేలులతో వుంటూ ప్రతి ఒక్కరు నూతన సాక్ష్యాన్ని కనపరచాలని అన్నారు. అనంతరం సంఘ పెద్దలు విశ్వాసులతో కలిసి అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర ను శాలువాతో సన్మానించి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో రామరాజుపల్లి సచివాలయం అధికారులు యస్.రోశయ్య, బేడ బుడగజంగం జిల్లా అధ్యక్షులు దూపం రాజు, విశ్వాసులు పి.రవితేజ, జాన్, శాంతిరాజు, రోజా, అజయ్, ఆనంద్, నరసయ్య, కృప తదితరులు పాల్గొన్నారు.

# బంధిర మహిళాలు రాణించడం సంతోషకరం



వేంపల్లె, మేజర్‌న్యూస్: సామాన్య మహిళాలతో సమానం గా బంధిరుల మహిళాలు పోటీల్లో రాణించడం సంతోషకరమని ఎపిఎఫ్ డబ్ల్యు అధ్యక్షురాలు ధరణి కుమారి పేర్కొన్నారు. ఎపి కడప అసోషియేషన్ ఫర్ డెఫ్ ఆధ్వర్యంలో 7వ సంవత్సర సంక్రాంతి వేడు కలను కడప నగరంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ఆయా మండలాల్లో ఉన్న బధిర మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వ హించారు. ఈ ముగ్గుల పోటిలకు వేంపల్లె ఐఇఆర్టీ యశోధ, టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ హజరైనారు. ము గ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన బంధిర మహిళాలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఐఇఆర్టీ యశోధ మాట్లాడుతూ ప్రతి ఎడాది బంధిర మహిళాలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాన్యులు లాగే బంధిరుల మహిళాలు కూడ ఆయా రంగాల్లో రాణించడం జరుగుతున్నట్లు చెప్పారు. ముగ్గుల పోటీలో మొదటి స్థానంలో రేణుక, రెండవ స్థానంలో బుజ్జి, మూడవ స్థానంలో రెడ్డి ప్రసన్న వచ్చారు. అలాగే చెన్ బాల్‌లో శ్రావణి, బుజ్జి, మైండ్ విన్‌లో శ్యామల, గౌరీ, మైండ్ గేమ్ పోటీల్లో శివ నిషిత, సమీర గెలుపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ ఉపాధ్య క్షుడు రహంతుల్లా, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు ఇర్ఫాన్, బంధిరుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మి కిషోర్, ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, వెంకట బాల నాగిరెడ్డి, స్పోర్ట్స్ ఫెడరేషన్ అఫ్ డేఫ్ శివ నాగ సంతోష్ పాల్గొన్నారు.

# 23 నుంచి జిల్లా స్థాయి క్విజ్ పోటీలు

## డిఈఓ మీనాక్షి

కడప, ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : ఈ నెల 23 నుంచి జిల్లా స్థాయి క్విజ్ పోటీలు కడప రిమ్ఎస వద్దగల కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించనున్నట్లు డిఈఓ మీనాక్షి తెలిపారు. ఈ పోటీల్లో పాల్గోనే 9,10వ తరగతి విద్యార్థులు 23న ఉదయం 8.30 గంటలకు రిమ్స్ వద్ద కేంద్రీయ విద్యాలయంలో రిపోర్టు చేసుకోవాలని డిఈఓ మీనాక్షి తెలిపారు. మరిన్ని వివరాలకు 9490633934 నెంబరును సంప్రదించాలని ఆమె తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను అవమానపరిచిన అమీషా గోబ్యాక్

### సిపిఐ నల్ల బ్యాడ్జీలతో నిరసన




గోపవరం,మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ఆంధ్ర పర్యటన వ్యతిరేకిస్తూ అన్ని మండల కేంద్రాలలో నిరసనలు తెలియ జేయాలని పిలుపునిచ్చింది. ఆ పిలుపులో భాగంగా బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండలం పి పి కుంట వద్ద గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానిక ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో హెూంశాఖ మంత్రిగా పనిచేస్తున్నటువంటి అమిత్ షా ఆంధ్ర పర్యటించడం సిగ్గుచేటు అని ఆంధ్రప్రదేశ్లో ఉన్న పర్యటనకి ఎ ముఖం పెట్టుకొని వచ్చినావని ఆయన విమర్శించారు పార్లమెంటు సమావేశాలలో ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత, దేశం గర్వించదగ్గ మహా వ్యక్తి అయిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన అవమానపరచడం చాలా దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు దీన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన కోరారు. అంతేకాకుండా భారతదేశంలో రాజ్యాంగబద్ధంగా అధికారం తీకొచ్చినటువంటి బిజెపి ప్రభుత్వంలో హెూంశాఖ మంత్రిగా పని చేస్తున్న అమిత్ షా రాజ్యాంగాన్ని సవరించాలంటూ రాజ్యాంగాన్ని తూట్లు పొడవడం సమంజసం కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య ఏరియా కార్యవర్గ సభ్యులు పి.వి రమణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, శాఖ కార్యదర్శి వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేష్ నాయకులు కిరణ్ సుబ్బరాయుడు ఓబులమ్మ ,సుప్రజ బిబి తదితరులు పాల్గొన్నారు.

# వేమన విశ్వ కవి,కవితా ఖడ్గ తిక్కన

### వేమన 374 వ జయంతి వేడుకలు
### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్ : వేమన మహా కవి,మహాయోగి,గొప్ప సంఘ సంస్కర్త అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి శ్లాఘించారు. మహా కవి వేమన 374 వ జయంతి కాంగ్రెస్ నాయకులు ఆదివారం వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తు లసిరెడ్డి మాట్లాడుతూ వేమన విశ్వకవి అన్నారు.ఆయన పద్యాలు సార్వజనీనం,సార్వ కాలీనం ,సార్వప్రాంతీయం అని కొనియాడారు.సమాజంలోని మూఢాచారాలు, అరాచకాలను, అకృత్యాలను,అన్యాయాలను, డాబు దర్పాలను తన కవితా ఖడ్గంతో చీల్చి చెండాడిన కవితా ఖడ్గ తిక్కన అన్నారు. వేమన అచ్చమైన తెలుగు సహజ చాటు కవి.స్థానిక సామెతలు,లోకోక్తులు,జాతీయాలు ఆటవెలది రూపంలో నాట్యం చేస్తాయి. వేమన పద్యాలు ఒక్కొక్కటి ఒక బ్రహ్మాస్త్రం.అటు దేశంలో,ఇటు రాష్ట్రంలో మత,కుల రాజకీయాలు విజృంభిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో వేమన పద్యాలు,సూక్తులు,ప్రబోధాలు సమాజానికి ఎంతో అవసరమని తులసి రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, అమర్, రాజు, ఐచర్ రమణ, ఉత్తన్న, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగివేమన జయంతి వేడుకలు

### కేక్ కట్ చేసి వృద్ధులకు తినిపించిన ఆర్సీడిఎస్ రాష్ట్ర అధ్యక్షులు యరపురెడ్డి సురేంద్ర రెడ్డి



లింగాల, మేజర్‌న్యూస్ : ప్రజాకవి యోగివేమన జయంతిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆర్సిడిఎస్ ఆధ్వర్యంలో లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్సీడిఎస్ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, సొసైటీ ప్రతినిధులు యోగి వేమన చిత్రపటానికి పూలమాల వేసి పువ్వులతో నివాళులర్పించారు. అనంతరం వారు యోగి వేమన జయంతిని కేక్ కట్ చేసి వృద్ధులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆర్సిడిఎస్ సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రజాకవి, తాత్వికుడు యోగివేమన తేలికైన పదాలతో అనుభవాలకు అక్షర రూపం కల్పించి అలవోకగా ఆటవెలదులను ఉపయోగించి పద్యాలను రచించి పండిత పామరులు మెప్పించారన్నారు. లోకనీతులు సామాజిక చైతన్యంతో సమాజ మార్పు కోసం ఆరాటపడిన అచ్చమైన తెలుగు కవి యోగి వేమన అని కొనియాడారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్సీడీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి, సొసైటీ రాష్ట్ర కార్యదర్శులు ఎద్దుల అర్జున్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, లీలావతి వృద్ధాశ్రమం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కిరణ్ కుమార్ రెడ్డి, రెడ్డి ప్రముఖులు పుష్పనాథ రెడ్డి, చప్పిడి కృష్ణారెడ్డి జగన్మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, రసూల్, రఘునాథ రెడ్డి, మౌళి కొంతమంది ప్రముఖులు పాల్గొన్నారు.

# ఏపీజీబీ తరలింపు లేదని రాష్ట్ర ప్రభుత్వం విధాన ప్రకటన చేయాలి

### సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కన్వీనర్ ఎ.రఘునాథరెడ్డి



కడప సిటీ, మేజర్ న్యూస్ : జనవరి 18 శనివారం మైదుకూరు బహిరంగ సభలో మాట్లాడుతూ గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు అన్నారని, దీనిని తాము స్వాగతిస్తున్నామని సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కన్వీనర్ ఎ.రఘునాథ రెడ్డిలి ఒక పత్రికా ప్రకటనలో అన్నారు. ముఖ్యమంత్రి మాటల్లో స్పష్టత లోపించిందని, ప్రభుత్వం విధానపరమైన అధికారిక ప్రకటన చేస్తేనే ఏపీజీబీ ప్రధాన కార్యాలయం అమరావతి తరలిపోతదన్న భరోసా రాయలసీమ వాసులకు కలుగుతుందని ఆయన అన్నారు. కర్నూలుకు రావలసిన హైకోర్టు స్థానంలో బెంచి అన్నప్పుడే పాలకులపై ప్రజలకు అనుమానాలు పెరిగాయని అన్నారు. అందువల్ల రాయలసీమలోని తెదేపా, వైసీపీ, కాంగ్రెస్, వామపక్షాలు, బిజెపి అనుబంధ రైతు సంఘం, రాయలసీమ అభివృద్ధి వేదిక ౹ ఇలా అందరూ ఈ తరలింపు ఆలోచనను వ్యతిరేకిస్తున్నారని అన్నారు. అంతకుమించి రాయలసీమ వ్యాప్తంగా ఉన్న మేధావులు, న్యాయవాదులు, ప్రొఫెషనల్స్, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాలు, చాంబర్ ఆఫ్ కామర్స్, వాణిజ్య, పౌర సంఘాలు, సామాజిక కార్యకర్తలు ఈ తరలింపు ఆలోచన పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. విభజన హామీలు, స్టీల్ ప్లాంట్, హైకోర్టు, పారిశ్రామిక రాయితీలు, విద్యాసంస్థలు ఇలా అనేక విషయాల్లో ఆశాభంగాలకు గురైన రాయలసీమవాసులను యుధాలాప రాజకీయ ప్రకటనలు సంతృప్తి పరచవని రఘునాథ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏపీజీబీ ప్రధాన కార్యాలయం తరలింపు లేదని స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి గారి ప్రకటించినట్లు ఇందులో కేంద్ర ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదని, పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమే కాబట్టి, ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన కోసం రాయలసీమ ఎదురు చూస్తున్నదని అన్నారు.

# వైసిపి కన్వీనర్లకు ఘన సన్మానం



పులివెందుల, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ మండల కన్వీనర్ లకు మరియు పట్టణ కన్వీనర్ లకు జిల్లా స్థాయి పదవులు పొందిన వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం నందు నూర్ భాషా రాష్ట్ర అధ్యక్షులు ఓతూరు రసూల్ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానం చేయడం జరిగింది,ఈ కార్యక్రమం లో పులివెందుల మండల అధ్యక్షులుగా నియామకం అయిన భాస్కర్ రెడ్డి, లింగాల మండల అధ్యక్షులు గా బాబు రెడ్డి, వేముల మండల అధ్యక్షులు గా సాంబ శివారెడ్డి, తొండూరు మండల అధ్యక్షులు గా రవీంద్ర రెడ్డి కి, పట్టణ కన్వీనర్ లగా హాల్ గంగాధర రెడ్డి, హాఫీజ్ కి జిల్లా స్థాయి పదవులు పొందిన పుష్పనాథ రెడ్డికి, నూరుల్లా, కాల్ల భాస్కర్ కి దుశాల్వాతో సన్మానించడం జరుగింది,ఈ కార్యక్రమంలో వరప్రసాద్, చిన్నప్ప, జేసియస్ కన్వినర్‌లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, సీనియర్ నాయకులు ఏర్వా వెంకట సుబ్బయ్య, నాయకులు గూడూరి గురు ప్రసాద్, బాబయ్య, కో ఆప్షన్ చంద్రమౌళి, ఎస్సీ నాయకులు కృష్ణ మూర్తి , నాగరాజు,చలపతి ,సోపాల వీరా , సర్వోత్తమ రెడ్డి , వైసిపి యూత్ నవీన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సబ్ జూనియర్ హాకీ విజేత కడప జట్టు



కడప మేజర్ న్యూస్ : ఈ నెల జనవరి 17 నుంది 19 వరకు అన్నమయ్య జిల్లా మదనపల్లి లోని బీ.టి కాలేజీ హాకీ మైదానంలో జరిగిన 14 వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్ జూనియర్ బాలుర అంతర్ జిల్లాల హాకీ పోటీలలో కడప జట్టు ప్రధమ స్థానం సాధించి చాంపియన్ గా నిలచింది. డిఫెండింగ్ చాంపియన్ అయిన కడప జట్టు క్వార్టర్ ఫైనల్లో 4-0 కాకినాడ పై నెగ్గి , సెమీఫైనల్ లో తిరుపతి జట్టు పై 6-1 తేడాతో విజయ ఢంకా మోగించి, ఫైనల్లో అనకాపల్లి జట్టు పై హెూరా హెూరీగా పోరాడి నిర్ణీత సమయంలో సమయంలో 1-1 డ్రా కాగా 8 సెకండ్ల షూట్ అవుట్ లో 3-1 తేడాతో కడప జట్టు విజయం సాధించి పలువురి ప్రశంశలు పొందినది. విజయం సాధించిన కడప జట్టు క్రీడాకారులను కోచ్ దివాకర్ మేనేజర్ ఖాదర్ మొహియుద్దీన్ హాకీ కడప జిల్లా అసోసియేషన్ కార్యదర్శి శేఖర్ , ప్రసిడెంట్ రవి చంద్ర, చైర్మన్ శ్రీనివాసులు ,మరియు కడప జిల్లా సీనియర్ హాకీ క్రీడాకారులు అభినందనలు అలాగే జిల్లా జట్టుకు టీ షర్ట్స్ స్పాన్సర్ చేసిన దాత పిఈటి ప్రవీణ్ కిరణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హాకీలో సత్తా చాటిన బి. అరవింద్



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్: ఈ నెల 17 నుండి 19 వరకు మూడు రోజులు పాటు మదనపల్లిలో హాకీ అసోషియేషన్ అధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ సబ్ జూనియర్స్ విభాగంలో సింహాద్రిపురం మండలం బలపనూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 9 వ తరగతి చదువుచున్న బి. అరవింద్ అనే విద్యార్థి కడపజిల్లా జట్టులో అత్యంత ప్రతిభ కనబరచి మొదటి స్థానం సాధించాడు. నా ఈ విజయంపట్లు పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కె. రామాంజనేయులు రిటైర్డ్ పీఈటి రేణుకా దేవి ప్రోత్సాహం మరువలేనిదని విద్యార్థి పేర్కొన్నాడు. విద్యార్థి విజయంపట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాసు, బోధన బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి హామీలకు.. 24 గంటల్లోనే కార్యరూపం

## పిజిఆర్ఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసిన జిల్లా కలెక్టర్





మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వెల్తుర్ల విష్ణు వందన కుటుంబానికి ఇచ్చిన హామీలను 24 గంటల్లోపే తీర్చేందుకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులతో కలిసి తక్షణ చర్యలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మరింత బలం చేకూరేలా రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యక్షంగా అందిన వినతుల పట్ల జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తక్షణమే స్పందించారు. వినతులు అందిన 24 గంటల్లోపే అర్జీదారులకు పరిష్కార నివేదికను అందివ్వడం జరిగింది. స్వర్ణ ఆంధ్రా, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా.. స్వచ్ఛత దివస్ (ప్రతి నెల 3వ శనివారం) అమలుకు శ్రీకారం చుట్టేందుకు శనివారం మైదుకూరు మున్సిపాలిటీకి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినాయక నగర్‌లో నివాసముంటున్న వేల్తుర్ల విష్ణు వందన నివాసాన్ని సందర్శించారు. తడిచెత్త, పొడిచెత్తను వేరు చేసి.. చెత్త ద్వారా సంపదను సృష్టించవచ్చు అన్న ప్రభుత్వ సూచనలను తూచా పాటిస్తూ ఇంట్లోనే కిచెన్ గార్డెన్, పూల మొక్కలను పెంచుతూ.. ఎందరో మహిళలకు ఆదర్శంగా నిలిచిన గృహిణీ విష్ణు వందనను అభినందిస్తూ వారి కుటుంబ జీవన స్థితిగతులను, కుటుంబ సభ్యుల విద్య ఉద్యోగ ఉపాధి ఆదాయ వనరులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వందన కుటుంబ సభ్యులు వారి కుటుంబ జీవనం మెరుగు కోసం, కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకునేందుకు ప్రభుత్వ సాయం కోరుతూ వినతి పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేయడం జరిగింది. వారికి తప్పక సాయం చేస్తామని హామీఇస్తూ.. అర్హతలను బట్టి వెంటనే.. వారి కుటుంబానికి అవసరమైన సహకారాన్ని అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి అదేశించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా.. సంబంధిత అధికారులతో మాట్లాడి.. 24 గంటల లోపే అర్జీదారుల కుటుంబానికి పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే.. ఆదివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ తోకలిసి విష్ణు వందన నివాసానికి వెళ్లారు. ఆ కుటుంబానికి సంబంధించి మొత్తం 6 వినతులు అందగా.. రెండింటిని వెంటనే తీరుస్తూ మిగతా వాటికి సంబంధించి.. వారి అర్హతలు, ప్రభుత్వ నిబంధనలు, షరతులకు లోబడి వారు కోరిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డిలు, బీసీ కార్పోరేషన్ ఈడీ జయసింహా, స్థానిక రెవెన్యూ, మున్సిపల్, మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు




పులివెందుల, మేజర్‌న్యూస్ : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా స్థానిక శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీ కోలా ప్రసాద్, పులివెందుల వారి సహకారంతో మాస్టర్ కిషోర్, కిషోర్ డ్యాన్స్ అకాడమీ, కడపలి వారి చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వస్తావ జానకి వస్తావ జానకి అంటూ సాగే ఈ పాటతో మొదలై రా మచ్చ మచ్చ రా, రాధిక రాధిక రాధిక రాధిక, రా ఓ కత్తి పట్టి రా రొమ్మెత్తి పెట్టి రా..దండెత్తి కొట్ట రారా, ఆయుధ పూజ... తదితర పాటలకు కళాకా రులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు కిషోర్, ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, సుబ్బా రావు పరిపాలనా అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన కారు



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కడప తాడిపత్రి జాతీయ రహదారి ఏ ఒబాయపల్లి బస్టాండ్ సమీపంలో శనివారం సాయంత్రం కారు ద్విచక్ర వాహనం ఢీకొ నడంతో ద్విచక్ర వాహనంలో వస్తున్న వారికి తీవ్ర గాయాలయ్యాయి, విషయం తెలియగానే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, వారు ఇచ్చిన వివరాల మేరకు కమలాపురంకు చెందిన కారు కడప వైపు వెళ్తుండగా, కడప నుంచి తన నివాసానికి కుటుంబ సభ్యులతో కలిసి వస్తున్న మహేష్ ద్విచక్ర వాహనం ఢీకొనడంతో గాయాలైనట్లు తెలిపారు, కమలాపురం శాసన సభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి వల్లూరు రహదారులో వెళ్తుండగా జరిగిన సంఘటన స్థలంలో ఆపి ఎలా జరిగింది అని అడిగి తెలుసుకుని గాయాలైన వారికి ధైర్యం చెప్పి తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడులాడుతున్న ద్విచక్ర వాహనదారుడు మహేష్ అలాగే కుటుంబ సభ్యులను 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్‌కు తరలించారు.


# అభివృద్ధికి నోచుకోని రాజంపేట

రాజంపేట, మేజర్‌న్యూస్: రాజంపేట పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రమైన రాజంపేటలో ఆర్టీసీ డిపో అభివృద్ధికి నోచుకోలేదు. రాజంపేట నుండి దూర ప్రయాణం చేయాలంటే బస్సులు కరువయ్యాయి. రాజంపేట నుండి పుణ్యక్షేత్రం శ్రీశైలం, పెంచలకోనకు గతంలో ఉన్న బస్సులు తొలగించారు. కడప నుండి తిరుపతికి గతంలో అర్ధ గంటకు ఒక బస్సు ఉండేది, గ్రామాలకు కూడా బస్సు సౌకర్యం లేదు. గతంలో ఉన్న హైదరాబాద్, చెన్నై, బస్సులు తొలగించారు. అదేవిధంగా గత పాలకులు రాజపేట జిల్లా కాకుండా స్థానిక ప్రభుత్వ కార్యాలయాన్ని అన్నమయ్య జిల్లా కు తరలించగా ఇప్పుడు కనీసం బస్సు సౌకర్యం లేకుండా రాజంపేట నియోజవర్గానికి నాయకులు అన్యాయం చేస్తున్నారని పట్టణవాసులు ప్రయాణికులు మండిపడ్డారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు రవాణా శాఖ



మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందించి వెంటనే లేచిపోయిన బస్సుల సర్వీసును కొనసాగించాలని కోరుతున్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన జెస్సీ



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారి మఠానికి చెందిన చిత్రాల జెస్సి అంతర్జాతీయ పోటీల్లో జంప్ ఛాంపియన్ షిప్‌లో బంగారు పతకం సాధించింది. మండల కేంద్రంలోని బాలికల హై స్కూల్ నందు 9వ తరగతి విద్యార్థిని జెస్సి నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి జంప్ రోపు పోటీల్లో బ్రాంచ్ మోడల్ మహారాష్ట్ర నాంటె డ్ లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి నేపాల్ జంప్రోప్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలకు ఎంపికైంది జనవరి 5 నుండి 9 వరకు నేపాల్ దేశంలో జరిగిన జంపు రోప్ పోటీల్లో దేశాలతో పోటీపడి అండర్ 14 బాలికల స్లైకింగ్ విభాగంలో ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. తండ్రి డ్రైవర్ చిన్న సుబ్బరాయుడు, బంధువుల, బ్రహ్మంగారిమఠం ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. హెడ్మాస్టర్ నిర్మలాదేవి ఉపాధ్యాయుడు ఎల్ కొండారెడ్డి, ఎస్ఏపి పుష్పలత ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఇంకా ఉన్నత శిఖరాలు ఎదగాలని కోరారు.

# ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలి

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ చేసి రాజధాని ప్రాంతంలో చేపట్టే ఉద్యోగాలలో అన్ని ప్రాంతాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మాజీ జిల్లా నాయకులు ప్రభాకర్ కోరారు. ఆదివారం బి.మఠం మండలంలో ఏఐవైఎఫ్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా 15వ మహాసభలు ఈనెల 25, 26 తేదీలలో బద్వేల్ పట్టణంలో నిర్వహిస్తున్నామని 25న జరిగే బహిరంగ సభకు యువత తరలిరావాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వెంటనే వాటి భర్తీ కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు . గత ప్రభుత్వం ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ఇవ్వకపోవడంతో ప్రభుత్వం కుప్ప కూలిపోయిందని గుర్తు చేశారు . ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతాన్ని ఫ్రీ జోన్ చేసి అక్కడ భర్తీ చేసే అన్ని రకాల ఉద్యోగాలలో అన్ని ప్రాంతాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. లేకపోతే కేవలం రాజధాని ప్రాంతా వారికే రాజధానిలో ఉద్యోగాలు దక్కి ప్రాంతీయ అసమానతలు మరిగిపోతా



యని వారు తెలిపారు రాష్ట్ర రాజధాని అయినటువంటి అమరావతిని ఫ్రీ జోన్ చేసి అన్ని ప్రాంతాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ నాయకులు రాజు, సుజన్ కుమార్,ఓబులేసు,లోకేసు,సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆశయాన్ని నీరు కారుస్తున్న అధికారులు

### నెలలు తరబడి ఆ గ్రామాలలో ఇంటింటికి బియ్యం పంపిణీ చేరన వైనం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం రాష్ట్ర వ్యాప్తంగా బియ్యం పంపిణీ చాలా ప్రాంతాలలో పకడ్బందీగా జరుగుతు న్నప్పటికీ చిట్వేలి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థ లో కొన్ని గ్రామాలలో బియ్యం పంపిణీ ఇంటింటికి వాహనం ద్వారా ఇవ్వడం లేదు అనేకసార్లు సమస్యను అధికార దృష్టికి తెచ్చినప్పటికీ కూడా వారి స్పందన మాత్రం పూర్తిగా లేదు రాజు గుంట చెర్లోపల్లి చింతల చలికా అనుంపల్లి మైలపల్లి రాసపల్లి గొల్లపల్లి మాలే మారిపురం గరుగుపల్లి గ్రామాలలోని ప్రజలు బియ్యం తీసుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు ఆ సంబంధిత డీలర్ల ద్వారానే ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలో ఉన్న గోడం దగ్గరనే బియ్యం పంపిణీ చేస్తున్నారు అక్కడికి వెళ్లిన ప్రజలు గంటలు తరబడి ఎదురు చూడవలసిన పరిస్థితి వస్తుంది సమస్యను పరిష్కరించడంలో అధికారుల చొరవ చూపకపోతే మా సమస్యలు ఎలా తీరుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పేదవాడికి ఆకలి తీర్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్న మాట వాస్తవము రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం అమలు జరుగుతున్నప్పటికీ మేము చేసిన తప్పేంటి ఎందుకు మాకు వాహనాల ద్వారా బియ్యం పంపిణీ చేయలేదని ఆ గ్రామాల ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్న అధికారులు చిట్వేలి మండల అధికారుల నిర్లక్ష్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి తిరిగి ఇండియా వాహనాల ద్వారా మా గ్రామాలకు బియ్యం పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు సంవత్సరాల తరబడి వాహనాలు అలాగే ఉండడం వలన వాహనాల కూడా పూర్తిగా పాడైపోతున్నాయని రాజు గుంట సచివాల యానికి సంబంధించిన ఎండి యు వాహనం ఎంపీడీవో కార్యాలయ సముదాయంలో ఉంది మాలే మార్ పురం పంచాయతీ సచివాలయానికి సంబంధించిన ఎండియు వాహనం ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో లేకపోవడంతో తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి తక్షణమే అధికారులు ఆ వాహనం మండలాధికారులు స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వ ఆస్తికి రక్షణకు భద్రత కల్పిం చాలని ప్రజలు అధికారులకు గుర్తు చేస్తుంటే అధికారుల పనితీరు ఏ స్థాయిలో ఉందో అర్థం అర్థం చేసుకోవచ్చు మాకు న్యాయం జరగకపోతే జిల్లాస్థాయిలో జరిగే స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు రాతపూర్వకంగాఫిర్యాదుచేస్తామని ఆ గ్రామాల ప్రజలు తెలియజేస్తున్నారు


## కేపీఎల్ టోర్నమెంట్ విజేతగా అంబేద్కర్ లెవెన్



**పెనగలూరు, మేజర్‌న్యూస్ :** పెనగలూరు మండలంలో గత కొద్దిరోజులుగా సంక్రాంతి సందర్భంగా శ్రీనివాసులు ,ఈశ్వర్ ,రాజశేఖర్ మరియు పెంచలయ్య కేపీఎల్ టోర్నమెంట్ ని జరిపిస్తూ ఉన్నారు. జనవరి 19 ఫైనల్ మ్యాచ్ జరుపగా అంబేద్కర్ లెవెల్ మొదటి బహుమతిని, సాత్ పల్లి శివాజీ లెవెల్ ద్వితీయ బహుమతిని అందుకోవడం జరిగింది. అందులో భాగంగా మొదటి బహుమతిని యర్రం శెట్టి హరిబాబు మరియు చెన్నం శెట్టి సుబ్బయ్య అందించగా రెండవ బహుమతిని లంకయ్య గారి సుబ్బ నరసయ్య అందించడం జరిగింది.

## జనరల్ స్టోర్‌ను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం చిన్నమండెం మం డలం లోని మల్లూరుకస్పానందు నూతనంగా నిర్మించిన జనరల్ స్టోర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జనరల్ స్టోర్ నిర్వాహకులు హుస్సేన్ భాష మంత్రివర్యులను గజమాలతో ఘన స్వాగతం పలికారు. హుస్సేన్ భాష నూతనంగా ప్రారంభించిన జనరల్ స్టోర్ దినదినాభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వీరంగం సృష్టించిన పిచ్చికుక్క : 30 మందిపై దాడి



### – బాధితులను ఆసుపత్రిలో చేర్చిన టిడిపి నేత గుత్తికొండ త్యాగరాజు

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,ములకలచెరువు మండలంలో ఆదివారం పిచ్చికుక్క వీరంగం సృష్టించింది. అడవిచెరువు గ్రామం వద్ద జనం గుంపులోకి చొరబడిన పిచ్చికుక్క అక్కడున్న పలువురిపై తీవ్రంగా దాడి చేసి కాటు వేసింది. అక్కడ నుంచి పరుగులు పెడుతూ చౌడ సముద్రం,అడవినాయుని చెరువుపల్లి, గుట్టకింద పల్లి,గూడుపల్లి ప్రాంతాల్లోకి చొరబడి అక్కడ ఆ ప్రాంతవాసులపై దాడిచేసి కాటువేసి తీవ్ర గాయాల పాలు చేసింది. దీంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర భయా ందోళనకు గురయ్యారు. మొలకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి పరుగులు పెట్టారు. అయితే అక్కడ కుక్క కాటుకు ఇచ్చే రేబిస్ ఇంజక్షన్లు అందుబాటులో లేకపోవడంతో తమ సమస్యను తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగ రాజుకు విన్నవించారు. సకాలంలో స్పందించిన త్యాగరాజు బాధితులను హుటాహుటిన మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి రప్పించారు. ఇక్కడ వైద్యులు, వైద్య సిబ్బందితో మాట్లాడి బాధితులందరికీ వ్యాక్సిన్ వేయించారు. అడివినాయుని చెరువుపల్లెకు చెందిన వృద్ధుడు వెంకటప్పపై పిచ్చి కుక్కదాడి తీవ్రస్థాయిలో ఉండడంతో ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా త్యాగరాజు మాట్లాడుతూ చాలా అత్యవసరమైన కుక్క కాటు ఇంజక్షన్లు అన్ని పిహెచ్ సిలల్లో అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మండల కేంద్రంలోని 15 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కుక్కకాటు ఇంజెక్షన్లు లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో అత్యవసర ఇంజక్షన్లు ఉండేలా చూసుకోవాలన్నారు. బాధితులందరిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మహిళల కేనా?

### – నిరాశ పడ్డ తెలుగు తమ్ముళ్లు

**రైల్వే కోడూరు (రూరల్ )మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై తెలుగు తమ్ముళ్లు ఎన్నో ఆశలు పెట్టుకున్న సందర్భంలో మహిళలకు కేటాయించడంతో తెలుగు తమ్ముళ్లు ఒక్కసారిగా ఆశ నిరాసిగా మారిందని రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మొట్ట మొదటి సారిగా తెలుగుదేశం పార్టీ రాజకీయంగా పనిచేస్తున్న ప్రముఖులు ఎవరికి వారుగా మార్కెట్ కమిటీ చైర్మన్ దక్కించుకోవాలని ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. అయితే మొదటి నుండి ఆశావహులు ఐదు మందికి పైగా ముమ్మరంగా ప్రయత్నాలు చేసిన వారిలో వై కోట టిడిపికి చెందిన బిసి వర్గానికి చెందిన కమతం నాగరాజు, సీఎం రా చ పల్లికి చెందిన సర్పంచులు సంఘం మాజీ అధ్యక్షులు సంగరాజు రవికుమార్ రాజు, ఓబులవారిపల్లి మండలం మాజీ మండలాధ్యక్షులు గంగరాజు వెంకటేశ్వరరాజు,సూరపురాజుపల్లికి చెందిన సుబ్బరాజు ప్రయత్నాలు చేస్తుండగా ఇటీవల తెలుగుదేశం పార్టీ అధిష్టానం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ఓసి మహిళకు కేటాయించారని వీరు ఆశలు అడియాసలు అయ్యాయని జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే అధిష్టానం నిర్ణయంతో ఒక్కసారిగా మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రయత్నాలు చేస్తున్న ఇంటిలోని మహిళలకు దక్కించుకోవాలని ఉద్దేశంతో పట్టువదలని విక్రమార్కుల్లా వారి వారి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నిన్న శనివారం కడప జిల్లా మైదుకూరుకు వచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రితో సంబంధిత ఇన్చార్జి చర్చించినట్లు రాజకీయంగా కొంతమంది మాట్లాడుకుంటున్నారు. రానున్న పది రోజుల్లోనే రైల్వేకోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందో వేచి చూడాల్సిందే.

## సప్తగిరి గ్రామీణ బ్యాంకులో తక్కువ వడ్డీతో అధికరుణాలు ఇస్తున్నాం : మేనేజర్ వెంకటేష్

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు పట్టణం చిత్తూరు రోడ్డులోని దొడ్డిపల్లి పంచాయతీకి సంబంధించిన సప్తగిరి గ్రామీణ బ్యాంకులో పాడి పశువుల కొనుగోలుకు, వ్యాపారస్తులకు, ఇంటి నిర్మాణాలకు, వాహ నాలకునుగోలుకు, స్వయం సహాయక సంఘాలకు తక్కువ వడ్డీతో ఎక్కువ రుణాలు ఇస్తున్నామని ఆ బ్యాంకు మేనేజర్‌వెంకటేష్ ఆదివారం తెలిపారు. ఈ బ్యాంకులో గత ఆర్థిక సంవత్సరంలో 20కోట్ల రూపాయలు లావాదేవీలు జరిగాయని 3500 ఖాతా దారులు ఉన్నారని ఇతర వాణిజ్య బ్యాంకుల కంటే గ్రామీణ బ్యాంకు పై రైతులు, వ్యాపారస్తులు ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారుఅని, బంగారుపై రుణాలు ఇచ్చుటకు అరగంట లోపలే వారికి నిబంధనల మేరకు రుణాలు మంజూరు చేస్తున్నామని ఈ బ్యాంకులో డిపాజిట్ గడువు సంవత్సరము నుండి రెండు సంవత్సరముల వరకు సాధారణఖాతాదారులకు7.75%సీనియర్‌సిటిజెన్లకు8.25%రెండు సంవత్సం ముల నుండి మూడు సంవత్సరాల లోపు సాధారణ ఖాతాదారులకు 7.97%, సీనియర్‌సిటిజనులకు 8.47% వడ్డీలు చెల్లిస్తున్నామని. గత 43 సంవత్సరాలుగా చిత్తూరుకృష్ణజిల్లాలలోసేవలుఅందిస్తూ245శాఖలతోఅభివృద్ధిపథంలో దూసుకు పోతున్నామనిఎక్కువ మంది రైతులు, వ్యాపారస్తులు ఖాతాదారులు డిపా జిట్ గ్రామీణబ్యాంకుపై మొగ్గు చూపుతున్నారని బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ తెలిపారు.

## స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయసాధనకు కృషిచేద్దాం

### – నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** జాతీయస్థాయిలో తెలుగు వారికి గుర్తింపు తెచ్చి,వారి ఆత్మగౌరవాన్ని పెంచిన నటుడు,నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టిడిపి మదనపల్లి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య అన్నారు. శనివారం మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావుకు 28వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నందు గల అయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ 1923 మే 23న కృష్ణా జిల్లాలోని నిమ్మకూరుగ్రామంలోచిన్న వ్యవసాయ కుటుంబంలో అన్న ఎన్ టి ఆర్ జన్మించారని గుర్తు చేశారు. 320కి పైగా చిత్రాల్లో ఆయన నటించార న్నారు. 1982లో తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే రాష్ట్రం నాలుగు వైపులా పర్య టించి ప్రజాభిమానంతో ఎన్నికల్లో అఖండ విజయం సాధించి రాజకీయ ప్రభంజనం సృష్టించారన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రి పీఠం అధిష్ఠించారని,తెలుగు భాషాభివృద్ధికితెలుగు విశ్వవిద్యాలయం స్థాపించారని కొనియాడారు. అన్న ఎన్టిఆర్ ఆశయాల స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ స్ఫూర్తితో లోకేష్ యువసేన సేవా కార్యక్రమాలు ముమ్మరం

### – వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల చింటూ స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక పుంగనూరు రోడ్డు నిమ్మనపల్లి సర్కిల్ నందు లోకేష్ యువసేన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని ఘనంగా చేపట్టారు. సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించి అంచెలంచలగ ఎదిగి తెలుగు జాతి గౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఒక్క స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రికి మాత్రమే దక్కుతుందని,పేదలకు పెద్దపీట వేసిన ఘనత నందమూరి తారక రామారావుదేన న్నారు. పార్టీని స్థాపించి తొమ్మిది నెలలకే ముఖ్యమంత్రి అయిన ఏకైక నాయకుడు,సిని రంగంలో తనదైన గుర్తింపు తెచ్చుకున్న ఏకైక నాయకుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే గ్రామీణ ప్రాంతాలకు సరైన మౌలిక సదుపాయాలు తెచ్చిన ఘనత ఆయనదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఉషారాణి రాటకొండ, అమరావతి ,జయమ్మ,నాదెళ్ళ రామన్న,ఎన్వీఆర్ సూరి,లారీ సుధా,కంచర్ల రంగస్వామి నాయుడు,మణి నాయుడు, దేవుడు రమేష్,ఎంపీఎల్ రెడ్డప్ప,పెరవలి ఆదినారాయణ,ఉమేష్,అన్వర్ బాషా,కృష్ణ రెడ్డి, మునిరత్నం, బద్రి, నరేంద్ర, దామోదర్ నాయుడు, వెంకటస్వామి, కంచర్ల బాబీ,రెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.